# Rachakonda Police executes 2,847 non-bailable warrants in 30 days

PNS ■ HYDERABAD

In a major crackdown on judicial evasion and to uphold the rule of law, the Rachakonda Commissionerate has successfully disposed of all 2,847 pending non-bailable warrants (NBWs) in just 30 days through a specially planned initiative named Operation NBW-Free Commissionerate. The operation, conducted between May and June 2025, targeted habitual absconders and long-pending cases, including those dating back to before 2023.

At the start of the year, the Police Commissionerate had 1,088 pending NBWs. By April-end, the figure had surged to 2,847, prompting police to launch a comprehensive strategy to eliminate the backlog. Nine special teams—each comprising one SI and four constables—were formed to focus on warrants based on nature of offence, location, and pendency status.

Out of the total 2,847 NBWs: 2,024 accused were physically produced before courts.823 warrants were acted upon through legal procedures—such as proclamation notices, proceedings to declare offenders as proclaimed absconders, attachment of properties, and notices to sureties.

Warrants were classified into long-pending, grave and non-grave offences, within the Commissionerate, across tri-Commissionerates, statewide, and inter-state (including Andhra Pradesh, Maharashtra, Rajasthan).

Special teams were also dispatched to other states to track and arrest absconders. 1,408 long-pending NBWs issued prior to 2023 were executed. 52 accused were found to be deceased, and the courts were informed for further trial of remaining co-accused. 14 accused were located in jails across different jurisdictions and were produced in courts to regularise the warrants.

13 absconders facing ongoing trials were apprehended, enabling stalled proceedings to resume. Four accused in narcotics-related offences were arrested, aiding not just their trials but also those linked to other police units.

Officials reported that several absconders voluntarily approached courts upon learning of the crackdown, thus restoring themselves to the legal process.

# జీరో ఎన్‌బీడబ్ల్యూ రికార్డు సాధించిన రాచకొండ కమిషనరేట్

- 40 రోజుల్లో 2024 ఎన్‌బీడబ్ల్యూ కేసులు పరిష్కారం
- నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- సిబ్బందిని అభినందించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ. జూలై 5(ఆంధ్రజ్యోతి): నేర చరిత్ర కలిగిన వారు సమాజంలో తిరగడం వల్ల ప్రజలకు, ఆయా కేసుల్లో సాక్షులకు ఇబ్బంది కరంగా మారుతోందని, ఈ సమస్యపై దృష్టి పెట్టి పెండింగ్‌లో ఉన్న అన్ని నాన్‌బెయిలబుల్ వారెంట్ల కేసులు పరిష్కారం చేశామని రాచకొండ సీసీ సుధీర్‌బాబు తెలిపారు. నాగోల్‌లోని ఓ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడుతూ, న్యాయస్థానంలో కేసుల విచారణ సందర్భంలో నిందితులు ఉద్దేశ్యపూర్వకంగా హాజరు కాకుండా తప్పించుకుంటున్నారని, ఈ కారణంగా కేసుల విచారణలో జాప్యం జరుగుతోందన్నారు. రాచకొండ కమిషనరేట్‌పరిధిలో 50,249 కేసులకు సంబంధించి కోర్టుల్లో విచారణ జరుగుతోందన్నారు. కొంతమంది ఉద్దేశ్యపూర్వకంగా కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా, కేసు విచారణను జాప్యం చేస్తుండడంతో న్యాయస్థానాలు వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్‌బీడబ్ల్యూ)లు జారీ చేశాయన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో కమిషనరేట్ పరిధిలో 1088 ఎన్‌బీడబ్ల్యూలు పెండింగ్‌లో ఉండగా, ఏప్రిల్‌కు వీటి సంఖ్య 2024కు చేరిందన్నారు. దీనిపై దృష్టి సారించి ఈ కేసులను లాంగ్ పెండింగ్, గ్రేవ్, నాన్‌గ్రేవ్, కమిషనరేట్ పరిధి, ట్రై కమిషనరేట్ పరిధి, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు విభజించి కార్యాచరణ ప్రారంభించామన్నారు. కేసులను పరిష్కరించేందుకు ఎస్సై, నలుగురు కానిస్టేబుళ్లతో కూడిన 14 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక బృందాలకు అవసరమైన వాహనాలు ఇతర అలవెన్స్‌లు అందించి ఇతర రాష్ట్రాలకు పంపామన్నారు. పత్యేక బృందాలకు చెందిన సిబ్బందిని ఏపీ, మహారాష్ట్ర, రాజస్థాన్‌లకు పంపి నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరిచామన్నారు. రికార్డు స్థాయిలో 40 రోజుల వ్యవధిలో 2024ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించామన్నారు. తప్పించుకు తిరుగుతున్న మరో 823కేసుల్లో నిందితుల ఆచూకీ తెలుసుకునేందుకు ప్రకటనలు జారీచేశామన్నారు. జూలై చివరికి 2847 కేసులకు సంబంధించి దర్యాప్తు పూర్తి చేసి, జీరో ఎన్‌బీడబ్ల్యూ సాధించిన కమిషనరేట్‌గా చరిత్ర సృష్టించామన్నారు. నాన్‌బెయిలబుల్ వారెంట్‌లు జారీ అయినా పరారీలో ఉన్న నిందితులకు పూచికత్తు ఇచ్చిన వారికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. పరారీలో ఉన్న నేరగాళ్ల, షూరిటీ ఇచ్చిన వారి ఆస్తులు జప్తు చేసేందుకు న్యాయ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు.

ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించడం ద్వారా న్యాయస్థానాల్లో కేసుల విచారణ వేగం పుంజుకుంటుందని, కేసుల్లో నిందితులకు శిక్షలు పడతాయన్నారు. నేరగాళ్లు సమాజంలో తిరగకుండా చేయడం ద్వారా ప్రజలు, ఆయా కేసుల్లో సాక్షులు ఎలాంటి ఆందోళన లేకుండా ఉంటారన్నారు. అంతేకాకుండా ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్‌లో ఉన్న పాత నేరస్తులు ఇతర నేరాలు చేయకుండా నిరోధించ వచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా మంచి పనితీరును ప్రదర్శించిన ప్రత్యేక బృందాల అధికారులు, సిబ్బందికి రివార్డులు అందించారు.



ప్రత్యేక బృందాలకు ప్రశంశా పత్రాలు అందిస్తున్న సీపీ సుధీర్‌బాబు

- గత ఏడాది నుంచి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 1408 ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించారు.
- దర్యాప్తులో నాన్‌బెయిలబుల్ వారెంట్‌లు పెండింగ్‌లో ఉన్న 52 మంది చనిపోయారని పోలీసులు నిర్ధారించారు.
- ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్‌లో ఉన్న 14 మంది ఇతర కేసుల్లో జైలు శిక్షలు అనుభవిస్తున్నారు.
- 13 కేసుల్లో పరారీలో ఉన్న నేరస్తులకు జామీను (షూరిటీ) ఇచ్చిన వారికి నోటీసులు జారీ చేశారు.

# ఎన్‌బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండ

- నెల రోజుల్లో వారెంట్లన్నీ పరిష్కారం
- వివరాలు వెల్లడించిన సీపీ సుధీర్‌బాబు




**ఉప్పల్, వెలుగు:** రాచకొండ కమిషనరేట్‌లో ఒక్క నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) కూడా పెండింగ్‌లో లేకుండా చేసినట్లు సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. నెల రోజుల్లో ఎన్ బీడబ్ల్యూ కేసులన్నీ పరిష్కరించినట్లు చెప్పారు. శుక్రవారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. కోర్టు నోటీసులు ఇచ్చినా గైర్హాజరు కావడంతో నిందితులపై ఎన్ బీడబ్ల్యూ జారీ అవుతుందన్నారు. రాచకొండ కమిషనరేట్‌లో గతేడాది వరకు 1,088 ఎన్ బీడబ్ల్యూ వారెంట్లు పెండింగ్‌లో ఉండగా, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2,847కి పెరిగాయన్నా రు. వీటి పరిష్కారం కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తెలంగాణతో పాటు ఏపీ, మహా రాష్ట్ర, రాజస్థాన్‌లో ఉన్న నిందితులను గుర్తించి నెల రోజుల్లో 2,024 మందిని కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. మిగిలిన 823 మంది నిందితులను ప్రకటిత నేరస్తులుగా పరిగణిస్తూ కోర్టు ఆర్డర్స్ జారీ చేయాల్సి ఉందన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ బృందాలకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కమిషనరేట్ లోని డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, కా నిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## నాన్ బెయిలబుల్ వారెంట్

# ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండ ఉండాలి : సీపీ

**నవతెలంగాణ -హాయత్‌నగర్**

నాన్ బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండ ఉండాలని అధికారులకు, సిబ్బందికి రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు సూచించారు. శనివారం రాచకొండ కమిషనరేట్ పరిధిలో కమిషనరేట్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30రోజుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్‌బిడబ్ల్యు) కేసుల పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 50,249పీ టీ కేసులు ట్రయల్‌లో ఉన్నాయన్నారు. కోర్ట్ నుండి నోటీసులు వచ్చిన కూడా కోర్ట్‌కు హాజరు కాకపోవడంతో నిందితులకు నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులు జారీ అవుతున్నాయని, నేరస్తులు బయట తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీస్ విచారణలో వెల్లడైందన్నారు. కమిషనరేట్ పరిధిలో జీరో నాన్ బెయిలబుల్ వారెంట్ చేయడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత ఏడాది 1088 పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులు ఉన్నాయాని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2847కేసులు ఉన్నాయని, నాన్ బెయిలబుల్ వారెంట్ కేసుల్లో ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో నిందితులను గుర్తించామని తెలిపారు. గత 30 రోజుల్లో



2024 మంది నిందితులను కోర్టుల హాజరుపరిచినట్లు వెల్లడించారు. మిగిలిన 823 మంది నిందితులకు కోర్టు నోటీసులు జారీ చేయాల్సి ఉందన్నారు. 1408 మందిపై 2023 వరకు దీర్ఘ కాలిక నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు తెలిపారు. అందులో 52 మంది మరణించారని, మిగిలిన నిందితుల కేసులు కోర్టులో ట్రైల్స్ నడుస్తున్నాయన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ కేసుల్లో 14మంది జైల్లో ఉన్నారని, పరారీలో ఉన్న 13మంది ని కోర్ట్‌లో హాజరుపరిచినట్లు తెలిపారు. నలుగురిపై డ్రగ్స్ కేసులు ఉన్నాయని, వారిపై కోర్ట్‌లో విచారణ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాలుగు జోన్ల డీసీపీలు, ఎస్ ఓటిడిసిపి లు, క్రైమ్ డిసిపి, సిసిఎస్ డిసిపి, ఏసీపీలు పాల్గొన్నారు.

# విచారణ పూర్తయ్యేలా.. నిందితులకు శిక్ష పడేలా

## ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్ లేని కమిషనరేట్‌గా రాచకొండ రికార్డు

ఈనాడు, హైదరాబాద్: రాచకొండ పోలీస్ కమిషనరేట్ అరుదైన ఘనత సాధించింది. నిందితులపై.. నాన్ బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూ) పెండింగ్‌లో లేని కమిషనరేట్‌గా మారింది. పెండింగ్‌లో ఉన్న 2,024 వారెంట్లను అమలుచేసింది. ఇవిగాకుండా 823 ఎన్‌బీడబ్ల్యూ వారెంట్లకు సంబంధించి.. నిందితుల తరఫున పూచీకత్తు సమర్పించిన వారికి నోటీసులు ఇవ్వాలని, మరికొందరిని ప్రకటిత నేరస్థులుగా గుర్తించాలని, ఆస్తులు జప్తు చేయాలని కోరుతూ న్యాయస్థానంలో విజ్ఞాపనలు సమర్పించింది. రాష్ట్ర పోలీసు శాఖ చరిత్రలో ఒక పోలీస్ కమిషనరేట్ లేదా యూనిట్ ఎన్‌బీడబ్ల్యూ ఫ్రీగా మారడం తొలిసారని అధికారులు అంటున్నారు కమిషనర్ సుధీర్‌బాబు శనివారం నాగోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కమిషనరేట్‌లో ప్రస్తుతం 50,249 కేసులు వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. కొన్నింట్లో నిందితులు విచారణకు హాజరవకుండా తప్పించుకు తిరుగుతున్నారు. వీరి గైర్హాజరుతో కేసుల విచారణ ఏళ్ల తరబడి జరుగుతోంది. రాజీ చేసుకోవాలని మరికొందరు బాధితులపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ సంవత్సరం మే వరకు ఎన్‌బీడబ్ల్యూల సంఖ్య 2,847కు చేరింది. ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్ లేకుండా చూడాలన్న లక్ష్యంతో 14 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. మే చివరి వారం నుంచి ఇప్పటివరకు దాదాపు 40 రోజుల్లో 2024 వారెంట్లను అమలు చేశారు. తెలంగాణతోపాటు ఒడిశా, కర్ణాటక, రాజస్థాన్, ఏపీ, తదితర రాష్ట్రాల్లో ఉన్న నిందితులపై ఉన్న వారెంట్లూ అమలయ్యాయి. ఎన్‌బీడబ్ల్యూలు పెండింగ్‌లో లేకపోవడం వల్ల కేసుల విచారణ వేగవంతమై నిందితులకు శిక్ష పడేందుకు అవకాశం ఏర్పడుతుందని సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు.



**ఎస్సైకి ప్రశంసాపత్రం అందిస్తున్న సీపీ సుధీర్‌బాబు. చిత్రంలో ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్**

# రాచకొండలో ఆపరేషన్ ఎన్‌బిడబ్ల్యూ

- 30 రోజుల్లో 2,847 నాన్ బెయిలబుల్ వారెంట్లు
- సిబ్బందిని అభినందించిన సిపి సుధీర్‌బాబు



మన తెలంగాణ/సిటీ బ్యూరో : రాచకొండ పోలీసులు చేపట్టి ఆపరేషన్ ఎన్‌బి డబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ విజయవంతం అయింది. కమిషనరేట్ పరిధిలో ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు కమిషనర్ సుధీర్‌బాబు ప్రత్యేకంగా తొమ్మిది ప్రత్యేక టీములను ఏర్పాటు చేశా రు. నాన్‌బెయిలబుల్ వారెంట్లను అమలు చేసేందుకు ఈ టీములు ఏపి, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో ఉన్న నిందితులను అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్ 30 రోజుల్లో 2,847నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలు చేశారు. చాలా రోజుల నుంచి వారెంట్లు పెండింగ్‌లో ఉండడంతో వాటిపై రాచకొండ సిపి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎస్సై, నలుగురు పిసిలతో కలిసి తొమ్మిది ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి వారెంట్లను అమలు చేశారు.

నమస్తే తెలంగాణ

# ఎన్‌బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండ

## వెల్లడించిన సీపీ సుధీర్‌బాబు




సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలెబుల్ వారెంట్లను ఎట్టకేలకు రాచకొండ పోలీసులు పరిష్కరించి, ఎన్‌బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్‌గా ప్రకటించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2025 ప్రారంభం నాటికి 1088నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉండగా అవి ఏప్రిల్ చివరి నాటికి 2847కు పెరిగాయి. రోజురోజుకు పెరిగిపోతున్న ఎన్‌బీడబ్ల్యూ కేసులను తగ్గించాలనే ఉద్దేశ్యంతో రాచకొండ సీపీ ప్రత్యేక ప్రణాళిక రూపొందించడంతో పాటు కేసుల పరిష్కారం కోసం డివిజన్‌ల వారీగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఒక ఎస్‌ఐ స్థాయి అధికారితో పాటు నలుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ముందుగా కేసులను పలు విధాలుగా వర్గీకరించారు. అందులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, నేరాలవారీగా, కమిషనరేట్ పరిధిలోని కేసులు, ట్రై కమిషనరేట్ల పరిధిలోని కేసులు, రాష్ట్ర, ఇతర రాష్ట్రాలవారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను వర్గీకరించినట్లు వివరించారు.

### 9 ప్రత్యేక బృందాలు..

విభజించిన కేసుల పరిష్కారం కోసం ఒక ఎస్‌ఐ స్థాయి, నలుగురు కానిస్టేబుళ్లతో ఒక బృందం చొప్పున 9బృందాలను ఏర్పాటు చేసి డివిజన్‌ల వారీగా రంగంలోకి దింపినట్లు సీపీ వివరించారు. ఈ బృందాలు కేసులవారీగా, ప్రాంతాలవారీగా విడిపోయి నిందితులను పటుకుని కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎన్‌బీడబ్ల్యూ బృందాలు ఏపీ, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర ఇతర రాష్ట్రాలకు సైతం వెళ్లి ఎన్‌బీడబ్ల్యూ జారీ అయిన నిందితులను పట్టుకుని నగరానికి తీసుకువచ్చి సంబంధిత కోర్టులో హాజరు పరిచామన్నారు.

### 30రోజుల్లో 1933కేసుల పరిష్కారం:

రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు కేవలం 30రోజుల్లోనే 1933ఎన్‌బీడబ్ల్యూ కేసులను పరిష్కరించగా జూన్ 30నాటికి 2024కేసులను ఛేదించి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు సీపీ తెలిపారు. మిగిలిన 823కేసులకు సంబంధించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు అనుమతి కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో జూలై నాటికి రాచకొండ కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ కేసులన్నింటిని ఛేదించి ఎన్‌బీడబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్‌గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు.